# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 04 జనవరి 2025 , పేజీలు 04


బహిరంగ ప్రదేశాల్లో

# మద్యం సేవనం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు



-అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు.మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.చిన్నపిల్లలు వృద్ధులు రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామని,వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు.ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో నిబంధనలు ఉన్నాయని సిపి తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.భారతియ న్యాయ సంహిత 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు

## సావిత్రిబాయి పూలేను మహిళా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలి ... జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

మొదటి ఉపాధ్యాయురాలిగా పని చేసిన సావిత్రిబాయి పూలేను మహిళా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, విద్యాశాఖ అధికారులతో కలిసి హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలనుప్రభుత్వంఅధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. 18వ శతాబ్దంలో ఎలాంటి సౌకర్యాలు లేని రోజులలో ఎన్నో ఆటంకాలు, అవాంతరాలు ఎదుర్కొని మహారాష్ట్ర ప్రాంతాలలో పాఠశాలను ఏర్పాటు చేయడం ద్వారా బాలికలకు విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని, మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పనిచేసిన సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్త్రీల హక్కులు తెలియజేసి చదువు వైపు మళ్ళించడం కొరకు ఎనలేని కృషి చేశారని, జిల్లాలో దాదాపుగా 50 శాతం పైగా మహిళా ఉపాధ్యాయులు పని చేస్తున్నారని తెలిపారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయురాలు బాలికలు విద్యా,క్రీడా రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని, జిల్లాను ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు గమ్మానియల్, ప్రధానోపాధ్యాయులు ఉదయ్బాబు,మహిళా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


వివరాలు 2వ పేజీలో






## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనది

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








2లో


## ఘనంగా సావిత్రి బాయి జయంతి వేడుకలు



**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం సావిత్రిబాయి ఫూలే 194 వ జయంతిని పురస్కరించుకొని సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను తట్టుకొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని వారి సేవలను కలెక్టర్ కొనియాడారు. మహిళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించ గలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్పూర్తితో ముందుకు సాగాలని , సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ.ప్రణీత, డిఈఓ. సిబ్బంది, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనది

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనదని, ఆపదలో ఉన్న సమయంలో ప్రజలకు గుర్తు వచ్చేది పోలీసులు మాత్రమేనని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల 13వ బెటాలియన్‌లో నిర్వహించిన దీక్షాంత్ పరేడ్ కు కమాండెంట్ వెంకట్రాములు, డి.సి.పి. భాస్కర్, అదనపు డి.సి.పి. రాజు, అసిస్టెండ్ కమాండెంట్స్ ఆర్.నాగేశ్వర్రావు, టి.కాళిదాస్, యు.ఎం.ఓ. టి.సంతోష్ సింగ్, ఎ.ఓ. ఉమేష్కుమార్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. ఎల్.వి. సూర్యనారాయణలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో పోలీసులు ప్రధాన భూమిక పోషిస్తారని, శాంతిభద్రతల పరిరక్షణలో అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తారని అన్నారు. పోలీసులకు ప్రత్యక్ష సేవ చేసే అవకాశం ఉంటుందని, పోలీసు శాఖకు సమాజంలో ప్రత్యేక గౌరవం ఉంటుందని, ఆపదలో ముందు గుర్తు వచ్చే పోలీసు మాత్రమేనని అన్నారు. విధి నిర్వహణలో కుల, మత, వర్గాలకు అతీతంగా విధులు నిర్వహిస్తారని, ప్రజల రక్షణకు అహర్నిశలు కృషి చేస్తారని, పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ పునాది లాంటివారని అన్నారు.



కమాండెంట్ మాట్లాడుతూ 548 మంది ఎస్.సి.టి.పి.ఎస్.లు శిక్షణ పూర్తి చేసుకొని 100 శాతం ఉత్తీర్ణులై విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కానిస్టేబుల్ ఆఫీసర్గా ఉద్యోగం రాక ముందు అనేక రంగాలలో పని చేసి ప్రస్తుతం కానిస్టేబుల్‌గా పోలీసు శాఖ నుండి సమాజంలో సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. ఏప్రిల్ 1, 2024న 572 మంది ఎస్.సి.టి.పి.సి.లు రిపోర్టు చేయగా శిక్షణ కాలంలోనే కొంత మంది అగ్నిమాపక, డి.ఎస్.సి., గ్రూప్-4, జూనియర్ లెక్చరర్గా ఉద్యోగాలు సాధించగా వివిధ కారణాలతో 10 మంది శిక్షణ నుండి వెళ్ళిపోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జన్నారం మార్కెట్ కమిటీ

# పాలకవర్గం ఖరారు

### - ప్రమాణ స్వీకారానికి సిద్ధమవుతున్న నాయకులు

**జన్నారం, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మార్కెట్ కమిటీ పాలకవర్గం జాబితా తయారయింది. గత రెండు నెలల క్రితం మండల పార్టీ నాయకులతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమావేశమై పార్టీ కోసం శ్రమించిన వారిని గుర్తించి స్థానిక ముఖ్య నాయకుల సూచనల మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ ల తో పాటు పదిమంది డైరెక్టర్లను ఎంపిక చేసి ఆ జాబితాను ప్రభుత్వానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిన విషయం విధితమే. ఇప్పుడా అప్పుడా అనే ఎదురు చూపులకు తెరపడినట్లు పలువురు కాంగ్రెస్ నాయకులు రచ్చబండ వద్ద ఒకరినొకరు చెప్పుకోవడంతో అసలు విషయాలు బయటకు వచ్చాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ కావడంతో పోటీ తీవ్రతరమైంది. అనేకమంది నాయకులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వద్దకు వెళ్లి తన పేరును పరిశీలించాలని వేడుకున్నట్లు ప్రచారం జరిగింది. అందరినీ పరిగణలోకి తీసుకొని మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దుర్గం లక్ష్మీనారాయణ పేరును ఖరారు చేసినట్లు తెలిసింది. అదేవిధంగా వైస్ చైర్మన్ గా మాజీ కోఆప్షన్ సభ్యులు పొనకల్ గ్రామానికి చెందిన సయ్యద్ ఫసియుల్లా పేరును ఖాయం చేసినట్లు సమాచారం. అదేవిధంగా డైరెక్టర్లుగా ముత్యం రాజన్న, బీనవేని రాజన్న, లకావత్ తిరుపతి, అంబటి పల్లి నర్సయ్య, సత్య గౌడ్, రేగుంట ప్రదీప్, ఎల్ల లావణ్య మరికొంత మందిని నియమించినట్లు తెలిసింది. పైన పేర్కొన్న పాలకవర్గం జాబితా ప్రభుత్వం నుంచి ఇటీవలె స్థానిక మార్కెట్ కార్యాలయానికి చేరినట్లు ప్రచారం జరుగుతుంది. స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వివిధ పనుల కారణంగా బిజీగా ఉండటంతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలస్యం అవుతున్నట్లు సమాచారం. వారం రోజుల్లో ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించడానికి స్థానిక సిబ్బంది అన్ని ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమయం ఇవ్వడమే ఆలస్యమని మండల కాంగ్రెస్ నాయకులు అక్కడక్కడ చెప్పుకుంటున్నారు. దీంతో ఎదురుచూపులకు తెరపడనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు దూసుకొస్తున్నందున ప్రమాణ స్వీకార కార్యక్రమం తొందరగా చేయాలని ఆలోచనలో ఎమ్మెల్యే ఉన్నట్లు తెలుస్తోంది.





### ఎస్సీ వర్గీకరణ పై వినతులు

# స్వీకరించిన ఏకసభ్య కమిషన్

**ఆదిలాబాదు టౌన్,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా,, షమీమ్ అక్తర్,అదనపు డైరెక్టర్ శ్రీధర్, జిల్లా పాలనాధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవిలతో కలిసి కలెక్టరేట్‌లో బహిరంగ విచారణ ప్రారంభించి వినతులను స్వీకరించారు.ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఎస్సీ కులానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు,ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన వివిధ వర్గాల వారి వినతులు స్వీకరించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అంతకుముందు ఏక సభ్య కమీషన్,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్



శ్యామలాదేవి సావిత్రి బాయి పూలే జయంతి,మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ మాజీ న్యాయమూర్తి డా,, షమీమ్ అక్తర్ మాట్లాడుతూ మహిళలు సావిత్రి బాయి పూలేను. ఆదర్శంగా తీసుకోవాలని సమాజంలో ఉన్న అసమానతలను తొలింగెంచందుకు అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.ఈ సందర్భంగా అదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల ఉమ్మడి జిల్లాల నుండి వెయ్యికి పైగా వినతులు సమర్పించారని ఆన్నారు.జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సునీత , రాజేశ్వర్ గౌడ్, రవీందర్, ఉమ్మడి జిల్లా అదిలాబాద్ ఈడి,ఎస్సీ కార్పోరేషన్ మనోహర్, నిర్మల్ శంకర్, మంచిర్యాల దుర్గా ప్రసాద్, ఆసిఫాబాద్ సజీవన్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నిర్మల్ జనవరి 3, సూర్య మేజర్ న్యూస్**

ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, పరిశ్రమల మేనేజర్ నరసింహా రెడ్డి, ఏవో సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి ఆధ్వర్యంలో

# వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ

**మందమర్రి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్.**

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ పట్ల ఆసక్తి గల మహిళలు సింగరేణి కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సామాజిక, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులు, మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు వృత్తి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమంతో పాటు పరిసర ప్రాంత మహిళలు, యువతుల సంక్షేమానికి ఉచిత శిక్షణ శిబిరాలను సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సుల్లో టైలరింగ్, బ్యుటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్స్ (డిసిఎ) సంబంధించిన శిక్షణ తరగతులను మూడు నెలల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కోర్సులకు సింగరేణి ఉద్యోగి భార్య వారి పిల్లలు, మాజీ ఉద్యోగి భార్య వారి పిల్లలు, భూ నిర్వాసితులు, ఏరియాలోని కేకే ఓసీపీ, ఆర్కే ఓసిపి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు, చుట్టుప్రక్కల గ్రామాల మహిళలు దరఖాస్తు చేసుకుని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత శిక్షణ కొరకు ఈనెల 4 నుండి 9వ తారీకు వరకు జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్, సింగరేణి సేవాసమితిలో తమ దరఖాస్తులు అందచేయాలని సూచించారు. పూర్తి వివరాలకు 7032878575, 8688150431 నెంబర్లలో చరవాణిలో సంప్రదించాలని కోరారు.



# వెంటనే సంపూర్ణ రుణమాఫీ చేయాలి

**తలమడుగు జనవరి 3 సూర్య మేజన్ న్యూస్:**

మండల కేంద్రంలో రూ.2 లక్షల రుణమాఫీ కానీ రైతుల ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. సమావేశంలో రైతులు శ్రీనివాస్, పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ ఏకపక్షంలో చేస్తామని చెప్పడమే తప్ప ఇంతవరకు పూర్తిస్థాయిలో చేయకపోవడం ప్రభుత్వానికి మాయని మచ్చని రైతులను మోసం చేస్తే ఏ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలువదని హెచ్చరించారు. రైతు భరోసా లేదు. రైతు రుణమాఫీ లేదు. కొంతమందికి రుణమాఫీ పడ్డ సగం సగం డబ్బులు పడడం జరిగింది. సంపూర్ణ రుణమాఫీ త్వరలో చెయ్యకపోతే గ్రామ గ్రామాన రుణమాఫీ ల పై రైతు కమిటీలను వేసి అతి త్వరలో సుంకిడి అంతర్రాష్ట్ర రహదారిపై రైతులంతా ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. రైతు రుణమాఫీ చేయాలి. రైతు భరోసాని



వెయ్యాలి. కవులు రైతులకు భరోసానివ్వాలి. వీటన్నిటిని అతి త్వరలో చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంటి రైతులు పద్మాకర్ రెడ్డి శ్రీనివాస్ గంగన్న స్వామి ప్రేమేందర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి ఆనంద్ కిస్టు కిషన్ రవీందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి రవికాంత్ దేవన్న తదితరులు ఉన్నారు.

## నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోసం వినతి పత్రం అందజేత

**సారంగాపూర్,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో కొత్త కో ఆఫరేటివ్ సొసైటి ఏర్పాటు కోసం బీరవెల్లి, ప్యారమూరు, వంజర్



,తాంద్ర ,కంకెట ,వైకుంఠపూర్ రైతులు శుక్రవారం డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారికి కలసి వినతిపత్రం అందించారు. రైతులందరికీ ఆలూరు సొసైటీ దూర బారం రవాణా సౌకర్యం సరిగా లేకపోవడంతో రైతులకు ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ విషయం పై దృష్టి సారించి. కొత్త కో ఆపరేటివ్ అనుమతి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ అడేల్లి పోచమ్మ చైర్మన్ చించోలి శ్రీనివాస్ రెడ్డి ఎక్స్ డిసిఎం ఎస్ చైర్మన్ అయిర నారాయణ రెడ్డి, ఆలూరు సొసైటీ చైర్మన్ ఎలిపెద్ది మాణిక్ రెడ్డి, భూమారెడ్డి మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కందిమల్ల ఆదినారాయణ దాడిపై తనకు ఎలాంటి సంబంధం లేదు

### - ప్రతిపక్ష పార్టీ లు చేస్తున్నది తప్పుడు ప్రచారం- బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సన్ని బాబు.

**బెల్లంపల్లి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల అరిజిన్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కందిమల్ల



ఆదినారాయణ పై జరిగిన దాడి విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సన్నిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. రాజకీయంగా ఎదుగుతున్న తనను చూసి ఓర్వలేక కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులు కలిసి ఈ దాడి చేయించారని సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.రాజకీయ దురుద్దేశంతోనే కొందరు కావాలని ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆయన తెలిపారు.

## మూడు వేల సంవత్సరాల ఎస్సీల బానిసత్వానికి ఇచ్చే బహుమతి ఏబిసిడి వర్గీకరనేనా...?

### - జీవితాలు మార్చాలంటే ఎస్సీ 15 శాతం, రిజర్వేషన్ శాతాన్ని 25 శాతానికి పెంచండి



**బెల్లంపల్లి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

ఏబిసిడి వర్గీకరణకు ఎస్సీ మాల జాతి వ్యతిరేకం అని శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య ప్రతినిధి రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి షమీమ్మ్ అత్తర్ కు ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ చేపట్టవద్దని శుక్రవారం వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్తమాల పుల్లయ్య జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోగాల కిష్టయ్య, నాయకుడు జిల్లా నాయకులు సొంత పూరి గంగాధర్ తదితరులు పాల్గొని వర్గీకరణకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నినాదాలు చేశారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చింతలమానేపల్లి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్**

మహిళల విద్య సాధికారత కోసం అలుపెరగని పోరాటం చేసిన భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎంపీడీవో కోట ప్రసాద్, ఎంఈఓ జయరాజ్, ఎంపీ ఓ సుధాకర్ రెడ్డి. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త అని, మహిళల విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. బాల్య వివాహాలపై అలుపెరగని పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో మహిళలు నడవాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో బి.నారాయణ, సి. హెచ్. నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శిశు మందిర్ లో నేటి నుండి ప్రారంభం కానున్న ఖేల్ కూద్ పోటీలు

**భైంసా టౌన్,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్రనిలయం పులేనగర్ పాఠశాలలో విభాగ్ స్థాయి (ఆదిలాబాద్,నిర్మల్)ఖేల్ కూద్ పోటీలు నేటి నుండి ప్రారంభమయ్యాయని శ్రీ సరస్వతి శిశు




మందిర్ సుభద్ర నిలయం భైంసా ప్రధాన ఆచార్యులు బి.దేవేందర్,పాఠశాల అకాడమీకి ఇంచార్జి సట్ల పోతన్న తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్,నిర్మల్ జిల్లాలలోని వివిధ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**జైనూర్ జనవరి 3 మేజర్ సూర్య న్యూస్**

అతివేగంగా అజాగ్రత్తగా వేళ్తున్న కారు అదుపుతప్పి కల్వర్టును ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం ఒంటి గంటకు జైనూర్ మండలం జంగాం గ్రామ సమీపంలోని రహదారిపై జరిగింది. జైనూర్ ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ కు చెందిన మల్లూరి శ్రీనివాస్ తో పాటు మసాదే చింటూ ,మసాదే శ్రీనివాస్, బోర్ల నగేష్ తో కలసి కారులో(MH 34AA 3054) మహారాష్ట్రలోని పందరి పూర్ కి వెళ్లి వస్తున్న క్రమంలో డ్రైవర్ మసాదే చింటూ అతి వేగంగా అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పిన కారు రహదారి పక్కనే ఉన్న కల్వర్టును ఢీ కొట్టింది. దీంతో మల్లురీ శ్రీనివాస్ తలకు బలమైన గాయం



కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని అదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.. మృతుడి అన్న శివరామ కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ మసాదే చింటూపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

## శ్రీ వారాహి జనరల్ ఇన్సూరెన్స్ షాపును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చోడ, జనవరి 03, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ వారాహి జనరల్



ఇన్సూరెన్స్ షాపును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని మిట్టపురే యోగేష్ ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్ములపై ఉన్న ప్రేమతో విద్యార్థులకు పెన్నులు బుక్కులను అందించిన కానిస్టేబుల్

**తిర్యాని, సూర్య మేజర్ న్యూస్**

మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండలంలోని పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న, ఆకుదారి కిష్టయ్య అని కానిస్టేబుల్ భీమారంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు బుక్కులను



అందించారు. మహాత్ములను స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలు కొనసాగించడం తనకి ఎంత సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఏఎస్ఐ సంతోష్, ఉపాధ్యాయురాలు అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# హైమన్ డార్ఫ్ దంపతుల వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలి ... జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో ఈనెల 11వ తేదీన జరగనున్న ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల 38వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో కమిటీ ప్రతినిధులతో కలిసి వర్ధంతి సంబంధిత ఆహ్వాన పత్రికలు, గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల వర్ధంతి వేడుకలను అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. అడవి బిడ్డల జీవనస్థితిగతులను అధ్యయనం చేయడానికి తమ జీవితాన్ని ధారపోసి ఆదివాసీల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతులు అని అన్నారు. ఆదివాసీల సమగ్ర అభివృద్ధి కోసం ఆదివాసీలతో మమేకమై జీవించి ఆదివాసీలకు ఆత్మబంధువులుగా మారిన ఆదర్శమూర్తులని అన్నారు. ఈనెల 11వ



తేదీన జరగనున్న వర్ధంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె. విశ్వప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి
### ... డి ఐ ఈ ఓ రవీందర్ కుమార్

**తలమడుగు జనవరి 3 సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి విద్యార్థి పట్టుదల క్రమశిక్షణతో చదువుకొని మంచి ప్రణాళిక ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిఐఈఓ రవీందర్ కుమార్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని



ప్రాథమిక జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు పరీక్షా ఫలితాలు వార్షిక ప్రణాళిక 90 రోజుల ప్రణాళిక ఎంసెట్, నీట్ పోటీ పరీక్షలపై విద్యార్థులకు పలు సూచనలను అందజేశారు. మరో రెండు నెలల్లో ఇంటర్ పరీక్షలు ఉన్నాయని విద్యార్థులు అందరూ శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులు సాధించి కళాశాలకు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఆయన వెంట ప్రిన్సిపల్ సుదర్శన్, అధికారులు మురళి అధ్యాపకులు లింగన్న, సూర్యకాంత్, సురేష్ తదితరులు ఉన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణపూర్ జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి,మహిళా ఉపాధ్యాయురాళ్లను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళలకు విద్య అందని రోజుల్లో సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిబాపూలే సహకారంతో విద్య నేర్చుకుని భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయులుగా బడుగు బలహీన అణగారిన వర్గాల పిల్లలకు ఉచితంగా విద్యను నేర్పించి అనేక సామాజిక రుగ్మతలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా ఆ మహనీయురాలి గొప్ప సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినులతో పాటు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, క్యాతనపల్లి చైర్పర్సన్ జంగం కల, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,మహంకాళి శ్రీనివాస్, గోపు రాజాం,పుల్లూరి కళ్యాణ్,కట్ల రమేష్, పందిరి లింగయ్య, చందు, వెంకటేష్, కునారపు శివ, అనిల్, రాంసాయి, భాస్కర్,లచ్చులు మహిళా నాయకురాళ్లు పుష్ప,సునీత, శారద,సృజన రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భైంసాలో కొనసాగుతున్న హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె

**భైంసా టౌన్,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భైంసా పట్టణంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది.ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ హమాలి రేట్ల ఒప్పందానికి జీవో తీసుకువచ్చి వెంటనే బకాయి హమాలి రేట్లను పెంచి,ఇతర సౌకర్యాలు కల్పించేవిధంగా కృషి చేయాలని తెలిపారు.లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.




## డబుల్ బెడ్ రూం అర్హుల జాబితా సిద్ధం

**మందమర్రి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్.**




మందమర్రి పట్టణంలో నిర్మాణం పూర్తయిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చేసేందుకు, కేటాయింపు ప్రక్రియలో బాగంగా అర్హులైన లబ్ధిదారుల జాబితా విడుదల చేయడం జరిగిందని పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన లబ్ధిదారుల జాబితా మున్సిపల్ కార్యాలయం ముందర నోటీసు బోర్డుపై ప్రదర్శించడం జరిగిందని, లబ్ధిదారుల జాబితాపై ఎవరికైనా ఆక్షేపణలు ఉంటే గనక మూడు రోజుల్లోగా మున్సిపల్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా తెలుపాలని కమిషనర్ కోరారు.

## మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఎల్లాగౌడ్ 5వ వర్ధంతి వేడుకలు

**మందమర్రి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్.**

మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఎల్లాగౌడ్ ను స్మరించుకుంటూ 5వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా తమ నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, ఎల్లాగౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఎల్లాగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఐ ఎన్ టి యు సి కేంద్ర నాయకులు కాంపెల్లి సమ్మయ్య లు మాట్లాడుతూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ లో తిరగాలంటే భయపడే రోజుల్లో పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని ముందుకు నడిపించి కాంగ్రెస్ పార్టీని కాపాడిన గొప్ప నాయకుడు ఎల్లాగౌడ్ అని, దివంగత నేతను స్మరించుకోవడం మన అదృష్టంగా భావించాలని, దివంగత ఎల్లాగౌడ్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. పట్టణంలో నోముల ఎల్లాగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ లను కలిసి కోరనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గౌడ సంఘం నాయకులు, ఎల్లాగౌడ్ కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## సిఆర్టిల సమ్మెకు జిల్లా సర్మేడి మద్దతు

**తిర్యాని, సూర్య మేజర్ న్యూస్**

గత 25 రోజులుగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సమ్మె




నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సిఆర్టి లకు మండలానికి చెందిన ఆసిఫాబాద్ జిల్లా సర్మేడి కుర్సెంగ మోతిరాం మద్దతు ప్రకటించారు. సందర్భంగా సిఆర్టి లు నిర్వహిస్తున్న సమ్మెకు ఆర్థిక సాయం అందించారు. వీలైనంత త్వరగా ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**కడెం,జనవరి 03,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం స్వామి భార్య శంకరవ్వ వారికీ ఒక్క కూతురు , ఆయన గొర్ల కాపరి చేస్తూ కుటుంబన్నీ పోషించేవాడు. గత కొద్ది కాలంగా భార్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున మరణించింది.నిరుపేద కుటుంబనికి ఆర్థిక సాయం చేయాలని నవ యువ శివ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు చందాలు వేసుకొని ఆర్థిక సహాయంగా 11,150




అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ గ్రామ యువత,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు ప్రతి కార్యక్రమంలో ముందుండాలని నిరుపేద కుటుంబాలను మనకు తోచిన విధంగా ఆదుకుంటూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలకు, యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.